VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 28 గురువారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 120

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## అదానీపై చర్చకు విపక్షం పట్టు.. స్తంభించిన పార్లమెంటు

దిల్లీ: పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ముడుపుల వ్యవహారం, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభల్‌లో హింసాత్మక ఘటనలు తదితర అంశాలపై విపక్షాల ఆందోళనతో పార్లమెంటు ఉభయసభలు బుధవారం స్తంభించిపోయాయి. సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఆ అంశం సహా తాము లేవనెత్తుతున్నవాటిపై చర్చించడానికి మిగతా వ్యవహారాలను పక్కనపెట్టాలంటూ 267 నిబంధన కింద ఇచ్చిన 18 వాయిదా తీర్మానాలను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తోసిపుచ్చారు. అదానీపై అమెరికాలో అభియోగాలు నమోదైన వ్యవహారంపై చర్చ జరపాల్సిందేనని విపక్ష ఎంపీలు గళమెత్తారు. కొద్దిసేపు సభను వాయిదావేసి మళ్లీ సమావేశమైనా అదే పరిస్థితి పునరావృతమైంది. లోక్‌సభలో విపక్ష ఎంపీలు సభాపతి స్థానంవద్ద బైఠాయించి నినాదాలిచ్చారు. సభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే స్పీకర్ ఓంబిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. విపక్షాలు అడ్డుపడడంతో సభను వాయిదావేసి మళ్లీ సమావేశపరిచినా అప్పుడూ నిరసనలు కొనసాగాయి. ఉభయసభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

అదానీని అరెస్టు చేయరేం?: రాహుల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడుతూ- చిన్నచిన్న ఆరోపణలపై ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారని, అదానీ విషయంలో ఎందుకు అలా చేయడం లేదని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం ఆయన్ను రక్షిస్తోందని ఆరోపించారు. అభియోగాల తీవ్రతను తగ్గించడానికి 'మోదానీ' వ్యవస్థ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో ఆరోపించారు.







దిలావర్‌పూర్‌లో

# ఇథనాల్ పరిశ్రమ రద్దు

ప్రజల ఆందోళనలతో ప్రభుత్వం నిర్ణయం

అంతకుముందు గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

పోలీసులపైకి రాళ్లు రువ్విన నిరసనకారులు

కలెక్టర్, ఎస్పీల చర్చలతో శాంతించిన స్థానికులు

స్థానికుల ఆందోళనల నేపథ్యంలో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్-గుండంపెల్లి గ్రామాల మధ్య ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. నిర్మాణంలో ఉన్న ఈ పరిశ్రమను ఇక్కడి నుంచి తరలించాలని స్థానిక రైతులు, ప్రజలు చేస్తున్న పోరాటం ఫలప్రదమైంది.

దిలావర్‌పూర్: స్థానికుల ఆందోళనల నేపథ్యంలో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్-గుండంపెల్లి గ్రామాల మధ్య ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. నిర్మాణంలో ఉన్న ఈ పరిశ్రమను ఇక్కడి నుంచి తరలించాలని స్థానిక రైతులు, ప్రజలు చేస్తున్న పోరాటం ఫలప్రదమైంది. ఈ మేరకు మంత్రి సీతక్క బుధవారం స్థానికులతో ఫోన్‌లో మాట్లాడి విషయాన్ని ప్రకటించారు. అంతకుముందు పరిశ్రమకు వ్యతిరేకంగా నడుస్తున్న పోరాటానికి సంఘీభావంగా దిలావర్‌పూర్, గుండంపెల్లి, సముందర్‌పెల్లి, టెంబుర్ని గ్రామాల్లో స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. మహిళలు పిల్లాపాపలతో కలిసి బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జాతీయ రహదారిపై బైఠాయించారు. అక్కడే వంటావార్పు చేశారు. అయితే, దిలావర్‌పూర్ శివారులో భారీగా మోహరించిన పోలీసులు కొందరు ఆందోళనకారులను అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మహిళలు దిలావర్‌పూర్ ఠాణా ముందు, ఆ తర్వాత నిర్మల్-భైంసా 61వ నంబరు జాతీయ రహదారిపై నిరసన తెలిపేందుకు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు.

ఒక దశలో ఆందోళనకారులు రాళ్లు రువ్వగా పోలీసులు పరుగులు తీశారు. ఆందోళనకారులు

నిర్మల్ వైపు వస్తున్నారని తెలిసి మధ్యాహ్నం తర్వాత కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల గేట్లు మూసేశారు. అధికారులు, సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోయారు. అక్కడ పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.



2లో..

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి



3లో..

ప్రధానితో బీజేపీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సమావేశం.

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

- లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
- వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
- నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట
- డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
- విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం

2లో..





## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

2లో..

2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్ల్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది.



2లో..

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

## బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..

హైకోర్టు ఆదేశాలపై ఉత్కంఠ



2లో..

## పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

2లో..



వేగుచుక్క

## ఓడిపోయినప్పుడు మాత్రమే నేతలు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి మాట్లాడుతారా..?

హైదరాబాద్:ఈవీఎంల స్థానంలో బ్యాలట్ పేపర్ పెట్టాలన్న పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు బ్యాలట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నందున భారత్ లోనూ ఈవీఎంల స్థానంలో బ్యాలట్ పేపర్ను పునఃప్రవేశపెట్టేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టేసింది. ఓడిపోయినప్పుడు మాత్రమే నాయకులు ట్యాంపరింగ్ గురించి మాట్లాడుతున్నారని, గెలిచినప్పుడు ఎవ్వరూ ట్యాంపరింగ్ జరిగిందని మాట్లాడటంలేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

మనం మిగతా ప్రపంచానికి ఎందుకు భిన్నంగా ఉండకూడదు.. బ్యాలట్ పేపర్లో జరిగితే ఏంటి? ఈవీఎంలతో జరిగితే ఏంటి మనం మళ్లీ బ్యాలట్ వైపు మళ్లితే అవినీతి పోతుందని ఎలా చెబుతారని ప్రశ్నించింది.

## జనవరి నుంచి సన్న బియ్యం మంత్రి సీతక్క

హైదరాబాద్:రాష్ట్రంలోకి పేదలందరికీ జనవరి నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తామని రానున్న కొద్దిరోజుల్లోనే రుణమాఫీ కాని రైతులకు మరో 10 వేల కోట్లను కేటాయిస్తామని మంత్రి సీతక్క అన్నారు.

ఇవాళ ములుగు జిల్లాలో పలు అభివృ పనుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమా సీతక్క పాల్గొని మాట్లాడారు.. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామన్నారు. మహిళ లను కోటీశ్వరులుగా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టిన్నట్లుగా ఆమె తెలిపారు. ఇందు కోసం ప్రత్యేకంగా 19 రకాల వ్యాపారాలను ఎంపిక చేసిన్నట్లు వివరించారు. మరో మూడు గ్యారంటీలను త్వరలోనే అమలు చేస్తా మన్నారు. రానున్న రోజులలో రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయల పింఛన్ పెంపు పథకాలను అమలు చేస్తాం. రూ.18 వేల కోట్లను రైతు రుణమాఫీ పథకంలో పంపిణీ చేశామని, రానున్న రోజులలో మరో 10 వేల కోట్లు కేటాయిస్తాం.150 బస్సులను మహిళా సంఘాలకు కేటాయించి ఆర్టీసీలో భా గస్వామ్యం చేశాం. మహిళలు తయారు చేసిన వస్తువులను సిటీలో శిల్పారామంలో అమ్ముకునే ఏర్పాటు చేస్తున్నం. రైతు భరోసా స్కీంలో రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తాం. ప్రభుత్వం చేసే అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. అని సీతక్క అన్నారు. అనంతరం 75వ భారత రాజ్యాంగ దినోత్సవా న్ని పురస్కరించుకొని అధికారులు, గ్రామస్థుల తో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధి హామీ పథకం లో భాగంగా వంద రోజులు పూర్తి చేసు కున్న లబ్ధిదారులకు, ఉత్తమ గ్రామపంచాయతీ సిబ్బందిని మంత్రి సత్కరించారు.

## సోషల్ మీడియా వేదికలపై అశ్లీల, అసభ్యకర పోస్టులను కట్టడి

ప్రస్తుత చట్టాలను మరింత కఠినం చేయాలి :కేంద్రం

న్యూఢిల్లీ :సోషల్ మీడియా వేదికలపై అశ్లీల, అసభ్యకర పోస్టులను కట్టడి చేసేందుకు ప్రస్తుత చట్టాలను మరింత కఠినం చేయవలసిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. బుధవారం లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో బిజెపి సభ్యుడు అరుణ్ గోవిల్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ అంశాన్ని చేపట్టాలని, ఈ విషయంలో మరింత కఠినమైన చట్టాలను రూపొందించేందుకు సభ్యుల మధ్య ఏకాభిప్రాయం రావాలని అన్నారు.గతంలో సంపాదకవర్గం తనిఖీలు ఉండేవి. ఏది ఒప్పో ఏది తప్పు పరిశీలన తర్వాతే ప్రచురణ జరిగేది. కాని ఇప్పుడు అవి లేవు. ఇప్పుడు పత్రికా స్వేచ్ఛకు సోషల్ మీడియా వేదికగా మారింది. అయితే దీనిపై నియంత్రణ లేదు. అశ్లీల కంటెంట్ వస్తోంది. అశ్లీల కంటెంట్‌ను నిర్మూలించేందుకు మరింత కఠినమైన చట్టాలు చేయాల్సిన అవసరం ఉంది అని మంత్రి తెలిపారు.

## సనాతన్ ధర్మరక్షా బోర్డు ఏర్పాటుపై ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు..

ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్) కొట్టివేసిన కోర్టు

**న్యూఢిల్లీ** : సనాతన ధర్మ రక్షా బోర్డు ఏర్పాటు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్) ఢిల్లీ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇది విధానపరమైన నిర్ణయాలకు సంబంధించిన అంశమని, అటువంటి బోర్డు ఏర్పాటు చేయాలని తాము ప్రభుత్వాన్ని ఆదేశించలేమని చీఫ్ జస్టిస్ మన్మోహన్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ఈ విషయంలో పిటిషనర్ ప్రభుత్వాన్ని ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. సనాతన ధర్మాన్ని పాటిస్తున్న వారిపై ఇతర మతాలకు చెందిన వారు దాడి చేస్తున్న దృష్ట్యా తమ వారిని రక్షించేందుకు సనాత ధర్మ బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పిటిషనర్ సనాతన్ హిందూ సేవా సంఘ్ ట్రస్టు తరపు న్యాయవాది వాదించారు.ఇతర మతాలకు ఇటువంటి బోర్డులు ఉన్నాయని, సనాతన ధర్మ రక్షా బోర్డు ఏర్పాటుకు సంబంధించి తమ విజ్ఞాపనకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఇందుకు స్పందించిన ధర్మాసనం పిటిషనర్ కోరినట్లు ఆదేశాలు జారీ చేసే జ్ఞానం కాని శక్తి కాని తమకు లేవని అభిప్రాయపడింది. మీరు ప్రభుత్వాన్ని సంప్రదించాలి. మేము ఆ పని చేయలేము. పార్లమెంట్‌లో వారు(ఎంపీలు) దీన్ని ప్రస్తావిస్తారు. ఈ విషయంలో మేము ఏమీ చేయలేము. ట్రస్టు ఏర్పాటు చేయాలని మేము ఆదేశించలేము అని జస్టిస్ తుసార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

# మోదీ నిర్ణయమే ఫైనల్



**ముంబై:** మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు.మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు."నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు"అని తెలిపారు. పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శింధే వ్యాఖ్యానించారు. "మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు."ప్రమోషన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు."ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది

## బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును బంగ్లాదేశ్ జెండాను అవమానపరిచారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై హిందువులు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనట్లు తెలుస్తోంది. ఇస్కాన్ కార్యకలాపాలపై బంగ్లాదేశ్ హైకోర్టు దృష్టి సారించగా, దేశంలో శాంతి భద్రతల పరిస్థితిపై గురువారం ఉదయానికి నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలిచ్చింది. ఉద్రిక్తతలు పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పేర్కొంది. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొని బంగ్లాదేశ్ జెండా పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలొచ్చాయి.ఈ నేపథ్యంలో ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక చిన్మయ్ అరెస్టును వ్యతిరేకిస్తూ హిందువులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఇప్పటికే మైనారిటీలపై దాడులు జరగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇస్కాన్ కార్యకలాపాలు, చిన్మయ్ కృష్ణదాస్‌పై ఆరోపణల నేపథ్యంలో, బంగ్లాదేశ్‌లో మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రయత్నించాలని మతపరమైన సంఘాలు కోరాయి.

# పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?



**హైదరాబాద్**: నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరపున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి.

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, ఆల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి


**న్యూఢిల్లీ:** మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్చినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది.

# దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేదన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు



కిరణ్‌కు బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చిందని.. కచ్చితంగా సీటు దక్కొచ్చని అంటున్నారు. ఇక, టీడీపీ నుంచి సీనియర్ లీడర్లు కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నారు. కాకినాడకు చెందిన సానా సతీష్ కూడా పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు ఇంకా మూడ్రోజులు మాత్రమే టైముంది. ఈనెల 30లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. మరి, మూడు సీట్లను మూడు పార్టీలూ సమానంగా పంచుకుంటాయా? లేక లెక్క మారుతుందా?. మరో మూడ్రోజుల్లో తేలిపోనుంది. గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది.. అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఏపీ అసెంబ్లీ, మండలితో పాటు లోక్‌సభలో కూడా ప్రాతినిధ్యం ఉంది. రాజ్యసభలో కూడా ఆ పార్టీ అడుగు పెడితే మొత్తం అన్ని చట్టసభల్లో జనసేన ఖాతా తెరచినట్లవుతుంది. జనసేనతో పాటు టీడీపీకి కూడా ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఈ మూడు రాజ్యసభ బెర్త్‌లు ఏ పార్టీ ఖాతాలో వెళతాయి.. అదృష్ట జాతకులు ఎవరౌతారు అనేదే అత్యంత ఆసక్తికరం.అయితే, గత కొన్నేళ్లుగా రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. దీంతో తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముగ్గురు వైఎస్ఆర్సీపీ సభ్యులు రాజీనామా చేయడంతో ఏర్పడ్డ మూడు ఖాళీల విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది.. ఆసక్తికరంగా మారింది.ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైఎస్ఆర్సీపీకి ఉన్న ఎమ్మెల్యేలు 11 మంది మాత్రమే.

# కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

వేగుచుక్క

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం తగదు.



**ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నాం.**

**బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్.**

**వేగుచుక్క న్యూస్ , హైదరాబాద్, నవంబర్ 27:**

విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం తగదని, ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నాం అని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు కిష్టయ్య, ఇంజమూరి రఘునందన్ అన్నారు.

మగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మళ్ళీ ఫుడ్ పాయిజన్ తో 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం ఆందోళన కలిగించే విషయమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నెల 20వ తేదీన నారాయణపేట జిల్లా, మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలుషితాహార ఘటన విషయం తెలియగానే సీఎంరేవంత్ రెడ్డి సీఎస్ శాంతికుమారి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు ఫోన్ చేసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వరుసగా ఫుడ్ పాయిజన్ కావడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యకం చేశారని పత్రికల్లో వార్తలు వచ్చాయి. మరి సీఎం సీరియస్ అయినా అధికారుల్లో కదలిక లేదా?, సిఎం రేవంత్ రెడ్డి స్వంత జిల్లాలోనే ఈ పరిస్థితి ఉంటే రాష్ట్రమంతటా ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థం చేసుకోవచ్చనీ వారు పేర్కొన్నారు.

ఇదే మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారంలో మూడు సార్లు ఫుడ్ పాయిజన్ ఐతే అధికారులు ఏం చేస్తున్నారు? నిద్ర పోతున్నారా? అని హై కోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేసినా పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలము అల్లిపూర్ జ్యోతిబా పూలే బాయ్స్ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉడకని అన్నం... నీళ్ళలాంటి పప్పు.. ఈ భోజనాన్ని పిల్లలు ఎలా తింటారు? మీ పిల్లలకు ఇలాంటి ఆహారమే పెడుతారా? అని స్కూల్ యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారని అన్నారు. కిచెన్ లోకి వెళ్ళి పరిశీలించి ఆహారపదార్థాలు క్వాలిటీ లేకపోవడంపై ఆగ్రహంతో వెంటనే అక్కడి నుండే కలెక్టర్ కు లెటర్ రాసారని గుర్తు చేశారు.

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రైమరీ మరియు హై స్కూల్ ను సందర్శించి సర్కారు హాస్టళ్లు, పాఠశాలల్లో చదివే పిల్లల భోజనాల విషయంలో ఎక్కడ రాజి పడవద్దని అన్నారు. వంటలు చేయడానికి ముందే కూరగాయలు, వంట సరుకుల నాణ్యత పరిశీలించాలని, భోజనాలను ప్రతిరోజు తనిఖీ చేయాలని, టీచర్లు వంతల వారీగా ఈ బాధ్యతలు నిర్వర్తించాలని ఆదేశించారు. ఇలా అధికారులు ప్రజా ప్రతినిధులు ఆయా విద్యాసంస్థలు తనిఖీలు చేసినప్పుడు అనేక అవకతవకలు బయటపడుతు న్నవని అన్నారు. అవి ఎప్పటికప్పుడు సరిచేసుకోవడంలో నిర్లక్ష్యము కనపడుతున్నదని వారు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని బాలల హక్కుల సంక్షేమ సంఘం మండిపడింది. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న



సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయా! అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని అన్నారు.

ఇప్పటి వరకు ఈ సంవత్సర కాలంలో మొత్తం 48 మంది చనిపోయారని తెలుస్తుందని, 23 మంది ఆత్మహత్యకు గురయ్యారని అన్నారు. 8 అనుమాస్పద ఘటనలు కాగా ఫుడ్ పాయిజన్ తో నలుగురు మృతి చెందారని, అనారోగ్యంతో 13 మంది విద్యార్థులు చనిపోయారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 38 గురుకులాల్లో కలుషితాహార ఘటనల్లో 888 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా నలుగురు చనిపోయారని, ప్రభుత్వం ఇకనైనా గురుకులాలపై దృష్టి పెట్టాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనం పై, గురుకులాల్లోని సమస్యలపై సమీక్ష చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇక ముందు ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది.

# మాతా శిశు మరణాలను అరికట్టాలి.




**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**క్షేత్ర స్థాయి సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశం.**



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 27:**

మాతా శిశు మరణాలను అరికట్టాలని, క్షేత్ర సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతా శిశు మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జరిగిన మాతా శిశు మరణాలు నివారించగలిగినవి ఉన్నప్పటికినీ, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన రాహిత్యం వలన సంభవించాయనీ తెలిపారు. ఇకముందు జరిగే మాతా శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను ఏ రోజు కారోజు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫీల్డ్ లో ఉండాలని అన్నారు. మాతా శిశు మరణాలు సంభవించకుండా సూపర్వైజర్లు, ఆశ, ఏఎన్ఎంలు, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, డిసిహెచ్ఎస్ డా. విజయ లక్ష్మి, మెడికల్ కాలేజి సూపరింటెండెంట్ డా. ఫరీదా, పిఓ, ఏంహెచ్ఎన్ డా. శ్రీఖర్, డిప్యూటీ డేమో ఆర్. వేణుగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానితో బీజేపీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సమావేశం.

## మోదీని సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.

**వేగుచుక్క న్యూస్, ఢిల్లీ, నవంబర్ 27 :**



తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి,కిషన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రతినిధుల బృందం బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రధానమంత్రి నరేంద్రమోదీని శాలువాతో సత్కరించించారు. ప్రధానితో సమావేశంలో కీలకంగా రాష్ట్రంలో ప్రజా సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు, రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే దన్ పాల్ తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ పై ఎమ్మెల్యేలకు, ఎంపీలకు దిశనిర్దేశం చేసినట్లు తెలిపారు. తెలంగాణకు చెందిన 18 మంది బిజెపి ప్రతినిధులు ప్రధాన మంత్రితో సమావేశం కావడం రాష్ట్ర



అభివృద్ధి పథాన్ని బలోపేతం చేయడం, కీలకమైన ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంపై బిజెపి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో , ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణరెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో పాటు రాష్ట్రానికి చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

**- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్.**



**వేగుచుక్క న్యూస్, మెదక్, నవంబర్ 27:**

ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలోని గిరిజన విద్యార్థిని శైలజ కలుషిత ఆహారం తిని మృతి చెందిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధ్యులను కఠినంగా శిక్షించి, విద్యార్థిని కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా, ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శైలజ మృతి పై న్యాయ విచరణ చేపట్టి, వారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు దినేష్ నాయక్, సత్యమూర్తి, శ్రీకాంత్ నాయక్, వసంత నాయక్, కిషోర్, అకేష్ నాయక్ లు పాల్గొన్నారు.

# ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

## - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, నవంబర్ 27**

సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అంగన్వాడి సెంటర్ ను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన పదార్థాలను పరిశీలించారు.



భోజనం తయారీ కోసం నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, కాలం చెల్లిన, నాసిరకం పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హితవు పలికారు. వంటలు తయారు చేసే సమయంలో శుభ్రత పాటించాలని, ప్రతీ వంటకంపై మూతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. భోజనం వండేందుకు వినియోగిస్తున్న ప్రతి ఆహార పదార్థాన్నీ అనునిత్యం విధిగా పరిశీలించాలని అన్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు

# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వాలి.

## - పిడిఎస్ యూ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 27:**



రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిపోయిందని, జిల్లాలో ఉన్న ఎస్ఎంఏచ్ హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వేటర్స్, డ్రెస్సులు , షు ఇవ్వాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కు పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ, గత 10 రోజులుగా జిల్లాలో చలి తీవ్రత పెరిగిపోయిందని , ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులు తీవ్ర చలికి గజగజ వనుకుతున్నారని, జలుబు, దగ్గు, జ్వరం రోగాల బారిన పడుతున్నారని అన్నారు. విద్య సంవత్సరం సగం పూర్తయిన ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, డ్రెస్ లు, రగ్గులు పంపిణీ చేయలేదని అన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలని, విద్యార్థుల స్నానానికి ఉదయం వేడినీళ్ల సదుపాయం కల్పించాలని అన్నారు. విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్స్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు మనోజ్ , సాయికిరణ్, వినయ్, శృజన్, విజయ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గణితంపై భయం పోగొట్టాలి: డీఈవో

**వేగుచుక్క న్యూస్, బోధన్, నవంబర్ 27:**

గణితంపై విద్యార్థుల్లో నెలకొన్న భయం పోగొట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. అభ్యాసం ద్వారా గణితాన్ని సులువుగా నేర్పించవచ్చని పేర్కొన్నారు. ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని గణిత ఉపాధ్యాయులకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో టి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.






# నలంద” విద్యార్థుల వ్యవసాయ క్షేత్రస్థాయి పర్యటన.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, నవంబర్ 27:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్ విద్యార్థులు సోషల్ సబ్జెక్టు సంబంధించిన 'భారతదేశ వ్యవసాయం' పాఠంలో భాగంగా బుధవారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. వివిధ గ్రామాలలో వ్యవసాయ క్షేత్ర స్థాయి పర్యటన చేసి, రైతులతో మాట్లాడిన విద్యార్థులు పలు విషయాలు చర్చించారు. పంట పొలాలు ఉత్పత్తులు, హైబ్రిడ్ వంగడాల గురించి, రసాయన క్రిమిసంహారక మందుల మోతాదు విషయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో నలంద హై స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ పాల్గొన్నారు.





## ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు విశ్వ ప్రయత్నాలు

### తిరుపతన్న బెయిల్ పిటిషన్ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా



న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తరుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇస్తే... దాన్ని వల్ల దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదిక ప్రకారం దర్యాప్తు చేయాలని ఖాకీలను కోర్టు ఆదేశించింది.

## ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?



హైదరాబాద్: ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బందిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్కత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

## గడువు పెంచిన 3 స్కీమ్స్ ఇవే..



పలు పథకాలకు డిసెంబర్ 31తో గడువు ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, కొన్ని స్కీమ్స్, కొత్త రూల్స్ సంబంధించి డిసెంబర్ గడువు పొడిగించారు. మరి ఆ ముఖ్యమైన అంశాలు ఏంటి అనేది ఇప్పుడే తెలుసుకోండి. లేదంటే నష్టపోవాల్సి వస్తుంది. లిస్ట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే అమృత్ కలశ్ స్కీమ్ ఉంది. ఆర్థిక అంశాలను ప్రభావితం చేసే కొన్ని స్కీమ్స్, కొత్త నిబంధనల అమలుకు సంబంధించి డిసెంబర్ 31, 2023 తో డెడ్‌లైన్ ఉన్న సంగతి తెలిసిందే. అందాలో కొన్నింటి గడువు తీరిపోగా.. మరికొన్నింటి గడువును పొడింగించారు. ఈ గడువు పెంపు అంశం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆ స్కీమ్ డెడ్ లైన్ ముగిసింది కదా అని వాటి ప్రయోజనాల్ని అందుకోలేక పోయే ప్రమాదం ఉంది. మరి ఈ డిసెంబర్ 31 తో ముగియాల్సిన గడువును పొడిగించిన 3 ముఖ్యమైన పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ఎస్‌బీఐ అమృత్ కలశ్ ఎఫ్‌డీ స్కీమ్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గరిష్ట వడ్డీ ఆఫర్ చేస్తూ తీసుకొచ్చిన స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అమృత్ కలశ్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబర్ 31 తో ఈ గడువు ముగియాల్సి ఉండగా దానిని 2024, మార్చి 31 వరకు పెంచింది ఎస్‌బీఐ. 400 రోజుల టెన్యూర్ కలిగిన ఈ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ద్వారా జనరల్ కస్టమర్లకు 7. 1 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7. 6 శాతంగా ఉంది.

డీమ్యాట్ ఖాతా నామినేషన్ గడువు.. మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులు, డీమ్యాట్ ఖాతా ఉన్న వారు తప్పనిసరిగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ గడువు డిసెంబర్ 31 వరకే ఉండేది. దానిని పొడిగిస్తూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ గత బుధవారమే ప్రకటన చేసింది. 2024, జూన్ 30 వరకు ఈ గడువును పొడిగించింది. ఈ గడువు వరకు నామినీ యాడ్ చేయవచ్చు. లేదంటే నామినీ యాడ్ చేయాల్సిన అవసరం లేదనే డిక్లరేషన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది.

ఆధార్ కార్డు ఫ్రీ అప్డేట్.. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, డేట్ ఆఫ్ బర్త్ వంటి వివరాలను ఉచితంగా ఆన్ లైన్ ద్వారానే మార్చుకోవచ్చు. ఎలాంటి ఫీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ గడువు డిసెంబర్ లోనే ముగియగా.. దానిని మరోసారి పెడిగించింది యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా. మార్చి 14, 2024 వరకు ఇప్పుడు ఆధార్ కార్డులోని వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు అవకాశం ఉంది.

## అదరగొట్టిన రూ.7 షేరు.. 1400 శాతం లాభం..



టెక్స్‌టైల్ రంగానికి చెందిన ఓ పెన్నీ స్టాక్ అదరగొట్టింది. తమ ఇన్వెస్టర్లకు మూడేళ్లలోనే ఏకంగా 1400 శాతం లాభాలు అందించింది. ఇప్పుడు ఒక షేరు ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఆ కంపెనీ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.. స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. తాజాగా తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. నవంబర్ 27న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలోబోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. ఒక ఈక్విటీ షేర్ ను కలిగి ఉన్న వారికి అదనంగా మరొక షేరు బోనస్ గా ఇవ్వనుంది. ఈ బోనస్ షేర్ జారీకి సంబంధించిన రికార్డు తేదీని జనవరి 11, 2024 గా కంపెనీ ప్రకటించింది. మరోవైపు ఈ షేర్ గత మూడేళ్ళలో ఏకంగా 1400 శాతం పెరిగింది. మల్టీ బ్యాగర్ రిటర్న్స్ అందించింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. తమ వాటాదారులకు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయడానికి బోర్డు సిఫార్స్ చేసింది. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేర్ తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన మరో షేర్ బోనస్ గా లభిస్తుందని కంపెనీ పేర్కొంది. ఈ రికార్డు తేదీని జనవరి 11, 2024 గా వెల్లడించింది. అలాగే ఈ బోనస్ షేర్ల జారీకి సంబంధించి డిసెంబర్ 29, 2023 న వాటాదారుల ఆమోదం పొందిందని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. కంపెనీ షేర్ అవుట్ లుక్ చూసుకుంటే.. ఈ రోజు జనవరి 1, 2024 రోజ ట్రేడింగ్ సెషన్ లో ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ షేరు సుమారు 4.29 శాతం లాభపడి రూ. 7.30 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 8.80 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్ట ధర రూ. 5.30 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు సుమారు 15 శాతం లాభపడింది. అలాగే గత నెల రోజుల్లో చూసుకుంటే సుమారు 10 శాతం రిటర్న్స్ ఇచ్చింది. అదే విధంగా గత మూడు నెలల్లో సుమారు 13 శాతం పెరగగా.. గత ఏడాది కాలంలో సుమారు 5 శాతం లాభాన్ని ఇచ్చింది. ఇక గత మూడేళ్ల కాలంలో ఏకంగా 1400 శాతం పెరిగింది. ఐదు సంవత్సరాలలో 1076 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 320 కోట్లుగా ఉంది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.15 లక్షల పైన ఉంటుంది.



## కేంద్రం న్యూ ఇయర్ గిఫ్ట్.. తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర ధర..

కొత్త ఏడాది తొలి రోజు గుడ్‌న్యూస్ అందించింది కేంద్ర ప్రభుత్వం. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. మరి ఏ ప్రాంతంలో గ్యాస్ రేట్లు ఇవాళ ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వ నూతన సంవత్సరం కానుక అందించింది. తాజాగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. అయితే, ఈ తగ్గింపు కొందరికి మాత్రమే వర్తించనుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ రేట్లను మాత్రమే అది కూడా మూడు మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే తగ్గించాయి. తాజాగా 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర ఒక్కోదానిపై రూ. 5 వరకు తగ్గించింది. ఈ మూడు నగరాలతో పాటు హైదరాబాద్ లో ఇవాళ గ్యాస్ సిలిండర్ రేట్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను స్వల్పంగా తగ్గించింది కేంద్రం. ఇప్పటి వరకు రూ. 1757 ఉన్న ధరను రూ. 2.50 తగ్గించి రూ. 1755.50కి తగ్గించింది.

ఇగ దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రేట్లు 1710 నుంచి రూ. 1708.50కి తగ్గాయి. ఇక చెన్నైలో 19 కిలోల గ్యాస్ సిలిండర్ రేట్లు రూ.5 వరకు తగ్గాయి. ఇప్పటి వరకు రూ. 1929గా ఉన్న సిలిండర్ రేటు రూ. 1924కు తగ్గింది. మరోవైపు.. కోల్‌కతాలో సిలిండర్ ధర కాస్త పెరిగింది. ఇప్పటి వరకు రూ. 1868.50 ఉన్న సిలిండర్ రేటు మరో 50 పైసలు పెరిగి రూ. 1869కి చేరింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ధరలు వేరు వేరుగా ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఎందుకంటే స్థానిక ట్యాక్సులు ధరలపై ప్రభావం చూపిస్తాయి. అలాగే గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు చమురు మార్కెటింగ్ సంస్థలు. ఈ క్రమంలో హైదరాబాద్ లో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర 2002 వద్ద ఉంది. ఇక 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ రేటు ప్రస్తుతం రూ. 955 వద్ద స్థిరంగా ఉంది. ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా ఇదే రేటు ఉంటుంది.

## లోన్ కట్టలేనివారికి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..

బ్యాంకుల్లో లోన్ తీసుకుని వివిధ కారణాలతో సరైన సమయానికి చెల్లించలేక పోతున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ ఉపశమనం కల్పించింది. కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. మరో మూడు నెలల పాటు సమయం ఇచ్చింది. ఆ వివరాలేంటో తెలుసుకుందాం. బ్యాంకుల్లో హోమ్ లోన్, పర్సనల్ లోన్ వంటి వివిధ రకాల లోన్స్ తీసుకున్నవారికి భారీ ఉపశమనం కల్పించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. వివిధ కారణాలతో సరైన సమయానికి లోన్ తిరిగి చెల్లించలేక డీఫాల్ట్‌గా మారిన వారిపై కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. జనవరి 1, 2024 నుంచి ఈ కొత్త రూల్స్ అమలులోకి రావాల్సి ఉన్నప్పటికీ దానిని ఏప్రిల్ 1, 2024 వరకు వాయిదా వేసింది. ఈ గడువు కొత్తగా లోన్ తీసుకునే వారికి వర్తిస్తుంది. అదే ఇప్పటికే బ్యాంకుల్లో లోన్ తీసుకున్న వారికి మాత్రం కొత్త పెనాల్టీ రూల్స్ అనేవి జూన్ 30, 2024 నుంచి అమలులోకి వస్తాయి. అంటే మరో మూడు నెలల సమయం ఉంటుంది. ఈ మేరకు గత శుక్రవారమే నోటిఫికేషన్ జారీ చేసింది ఆర్‌బీఐ. రుణాలు తీసుకున్నవారు సమయానికి చెల్లించలేక డీపాల్ట్ గా మారినప్పుడు బ్యాంకులు పెనాల్టీ వడ్డీ రేట్లు విధించకుండా ఈ కొత్త నిర్ణయం ఉపయోగపడుతుంది. అంటే లోన్ చెల్లించలేని వారికి అదనపు వడ్డీ భారం మరో మూడు నెలల పాటు ఉండదు. 'మరో మూడు నెలల పాటు కొత్త నిబంధనల అమలును వాయిదా వేస్తున్నాం. ఏప్రిల్ 1, 2024 నుంచి తీసుకునే కొత్త లోన్స్ కి మాత్రమే ఈ రూల్స్ అమలు చేయాలి. ఇప్పటికే తీసుకున్న లోన్ల విషయంలో.. ఈ కొత్త నిబంధనలు అనే వచ్చే సమీక్షా సమావేశం వరకు వాయిదా వేస్తున్నాం. అయితే, అది జూన్ 30 లోపే ఉంటుంది.' అని ఆర్‌బీఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఏడాది ఆగస్టు 18, 2023 న ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం.. లోన్ చెల్లించలేని వారిపై విధించే ఛార్జీలను పెనాల్టీ ఛార్జీలు అంటారు. అయితే, అది వడ్డీ రూపంలో ఉండకూడదు, పెనాల్టీగానే ఉండాలి. పెనాల్టీ ఛార్జీలపైన మళ్లీ వడ్డీ లెక్కించకూడదు. అలాగే పెనాల్టీ ఛార్జీలు అనేవి ఒక నిర్దిష్ట లోన్ కేటగిరీలోని వివక్ష చూపకుండా జరిమానా ఛార్జీల పరిమాణం సహేతుకమైనదిగా ఉండాలి. మరోవైపు.. వ్యాపారేతర రుణాలను వ్యక్తులకు మంజూరు చేసినప్పుడు సంస్థలతో పోలిస్తే వారిపై విధించే ఛార్జీలు తక్కువగా ఉండాలి.